# అల్లరి

ALLARI



## పూరించండి



## చెప్పుకోండి

- ఆకు వేసి అన్నం పెడితే.. ఆకు తీసి భోజనం చేస్తాం?
  **- కరివేపాకు.**
- భూమిలో పాతుకుపోయిన వెండి పిడుగు. అది మన ఒంటిలోని మలి నాలను కడుగు?
  **- ముల్లంగి దుంప.**
- పచ్చని మేడ. తెల్లని గదులు. నల్లని దొరలు?
  **- సీతాఫలం**



## పెద్దల మాట



చదువుకు క్రమశిక్షణ తోడైతే.. బంగారానికి తావి అబ్బినట్లు ఉంటుంది.

**- సర్వేపల్లి రాధాకృష్ణన్**

## హిల్సా శాపలు

**...✍ పత్తిపాక మోహన్**

**బెంగాలీ కథ**

హిల్సా శాపలంటె బెంగాలోళ్లకు మస్తు పాయిరం. అవ్వి తినెటానికి మస్తు ఇష్టపడుతరు. ఒకపారి రాజు క్రిష్ణచంద్ర, గోపాల్ బంద్ రోడ్డుమీదికెల్లి నడుసుకుంట పోవట్టిండ్లు. రోడ్డుమీద ఒకాయినె హిల్సా శాపలు అమ్ముతాండు. కొనుక్క పోయినోళ్లు అందర్నీ అక్కపక్కాలోళ్లు.. ''ధరెంత!?'' అంట అడుగవట్టిండ్లు. అది జూశి రాజు.. ''అవ్ గోపాల్! హిల్సా శాపలు కొనెటోళ్లందర్నీ మనోళ్లు ధర అడుగుతాండ్లు. నాగ్గూడ ఎరుకే! నన్ను గూడ అడగిండ్లు. గిట్ల ఎందుకు అడుగుతరంటవు!?'' అంట అడిగిండు. ''ఏమో రాజా! నేను మాలెస్క మార్ల హిల్సా శాపలు కొనుక్కవోయిన. ఎవ్వలు.. ఎప్పుడు గూడ నన్ను ధర అడుగలేదు!'' అంట జెప్పిండు. ''అగో! అట్లెట్ల!?'' అంట రాజు మల్ల అడిగెటాళ్లకు.. ''నిజం రాజా! కావాలంటె సూడచ్చు!'' అంట అన్నడు గోపాల్ బంద్. ''సరే!'' అంట ఇద్దరు పంజుల్ని ఎన్క వంపి.. గోపాల్ శేతికి రెండు హిల్సా శాపలిచ్చిండు రాజు. గప్పుడు గోపాల్ బంద్ ఒకశెట్టు కిందికి వోయి.. మొకానికి తెల్ల బురుద పూసుకొని, నెత్తికి పెద్దరుమాలు సుట్టుకొని.. తల్కాయ కిందికి ఏస్కొని ఇంటికి వోవట్టిండు. గోపాల్ ఏశం జూశి.. పిచ్చివట్టిందేమోనని తొవ్వెంట ఎవ్వలూ.. శాపల ధర అడుగుడు పక్కకు వెట్టుండ్లి.. మాట వరుసకు గూడ మందలియ్యలేదు. గీ ముచ్చట పంజులు వొయ్యి రాజుకు శెప్పిండ్లు. గోపాల్ బంద్ ఇకమతులకు పరేశానై.. ఆయినె తెలివిని మెచ్చుకొని ఇనాం ఇచ్చిండు రాజు.



## టంగ్ ట్విస్టర్స్



I saw a kitten eating chicken in the kitchen



## తేడాలు కనిపెట్టండి

**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 7 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**




## పద్యం - భావం



**కనగ సొమ్ము లెన్నొ కనకంబదొక్కటి**
**పసుల వన్నె లెన్నొ పాలొకటియె**
**పుష్పజాతులెన్నొ పూజయొక్కటె సుమీ**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** ఆభరణాలు వేరైనా.. బంగారం ఒక్కటే! పశువుల రంగులు వేరైనా.. అవి ఇచ్చే పాలు ఒక్కటే! సుగంధభరితమైన పుష్ప జాతులు వేరైనా.. చేసే పూజమాత్రం ఒక్కటే! అలాగే శాస్త్ర పరిజ్ఞానం కలిగిన పండితులు వేరైనా.. జ్ఞానం మాత్రం ఒక్కటే!